

# సూర్య

మంగళవారం12
డిసెంబర్ 2023
పేజీలు 8

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు


# ప్రజలకు మెరుగైన విద్యుత్ సేవలు





- తుఫానులో ఉద్యోగులు, సిబ్బంది పనితీరు భేష్
- రెండు రోజుల్లో జిల్లా వ్యాప్తంగా సమస్యల పరిష్కారం
- చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ కే సంతోష రావు

**నెల్లూరు, మేజర్ న్యూస్** జిల్లాలో అంత పెద్ద తుఫాను వచ్చినా రెండు రోజులల్లో గృహ ,తాగునీటి విద్యుత్ సర్వీసులకు పూర్తిస్థాయిలో విద్యుత్ ను పునరుద్ధరణ చేసామని ఆంధ్రప్రదేశ్ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ చైర్మన్ %ం% మేనేజింగ్ డైరెక్టర్ కె.సంతోష రావు తెలిపారు, వ్యవసాయానికి సంబంధించి కొంతమేర ఇవ్వాలని అది ఎన్యుమరేషన్ చేస్తున్నామని అది కూడా తొందర్లోనే పూర్తిస్థాయిలో ఇస్తామని తెలిపారు. సోమవారం విద్యుత్ భవన్ లోని స్కాడా కార్యాలయంలో ఉమ్మడి జిల్లాలోని విద్యుత్ అధికారులతో ఆంధ్రప్రదేశ్ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ చైర్మన్ %ం% మేనేజింగ్ డైరెక్టర్ కె.సంతోష రావు భారీ వర్షాల కారణంగా విద్యుత్ వ్యవస్థకు కలిగిన నష్టాలను , యుద్ధ ప్రాతిపదికన విద్యుత్ సరఫరా పునరుద్ధరణ పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తుఫాను వచ్చిన రోజు నెల్లూరు డివిజన్లోని 28 సబ్ స్టేషన్లలో విద్యుత్ నిలిచిపోయిందని అదే రోజు సాయంత్రం కల్లా పూర్తిస్థాయిలో టౌన్ లో విద్యుత్ సరఫరాను పునరుద్ధించామని తెలిపారు. ఈ సందర్భంగా టౌన్ డివిజన్ అధికారులకు వారి టీంకు అభినందనలు తెలిపారు. అలాగే కావలి డివిజన్ కు కూడా అదే రోజు సాయంత్రం విద్యుత్ ను పునరుద్ధరించామని అక్కడ నోడల్ ఆఫీసర్ పరంధామయ్య,బెనర్జీ మరియు అతని అధికారులకు అభినందించారు. గూడూరు డివిజన్ కు చీఫ్ జనరల్ మేనేజర్ గురవయ్య గారిని పంపామని వారు గూడూరు టౌన్ వరకు

మిగతా 2లో

# 2024లో సుపరిపాలన అందిస్తాం

- కరెంటు చార్జీలు పెంచిన ఘనత వైసీపీదే
- టీడీపీ హయాంలో ఒక్కసారి కూడా పెంచిన దాఖలాలు లేవు
- ప్రజల నుంచి అనూహ్య స్పందన వస్తోంది
- మాజీ మంత్రి పొంగూరు నారాయణ
- ఎమ్మెల్యే అనిల్‌పై రెచ్చిపోయిన కోటంరెడ్డి
- 3వ డివిజన్లో బాబు షూరిటీ - భవిష్యత్‌కు గ్యారెంటీ .



**నెల్లూరు మేజర్ న్యూస్:**నెల్లూరు సిటీ నియోజకవర్గం 3వ డివిజన్‌లోని మైపాడు గేట్ సెంటర్ , జాఫర్ సాహెబ్ కాలువ కట్ట ప్రాంతాల్లో బాబు షూరిటీ – భవిష్యత్‌కు గ్యారెంటీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి, సిటీ నియోజకవర్గ ఇన్‌చార్జి పొంగూరు నారాయణ, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డివిజన్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు ఘన స్వాగతం పలికారు. డివిజన్‌లోని ఇంటింటికిప్రతీ షాపుకెళ్లి టీడీపీ మేని ఫెస్టోను తెలియజేస్తూ...వైసీపీ వైఫల్యాలను ప్రజలకి వివరించారు. అనంతరం నారాయణ, కోటంరెడ్డిలు స్థానికుల్ని ఆప్యాయంగా పలకరించరు.మాజీ మంత్రి పొంగూరు నారాయణ

మిగతా 2లో

# భారీ మైనింగ్ స్కాములకు అడ్డాగా ఉమ్మడి నెల్లూరు జిల్లా



- పక్కా ఆధారాలతో ఫిర్యాదు చేసినా చర్యలు తీసుకోలేని నిస్సహాయ స్థితిలో అధికారులు
- బ్రోకర్లను పెట్టుకుని సిలికా, క్వార్జ్ లో వేల కోట్లు దోచేస్తున్న జగన్మోహన్ రెడ్డి
- ఈ రోజుటి వరకు వైసీపీ మైనింగ్ మాఫియా ఎత్తేసిన సిలికా విలువ రూ.4,455 కోట్లు
- పొలిట్ బ్యూరో సభ్యుడు, మాజీ మంత్రి సోమిరెడ్డి

**నెల్లూరు,మేజర్‌న్యూస్:**అక్రమ మైనింగ్ తో ప్రజల సొత్తును దోచేస్తున్న వారితో పాటు వారికి సహకరిస్తున్న ఏ ఒక్కరినీ వదిలిపెట్టం. ప్రతి ఒక్కరినీ జైలుకు పంపే వరకూ ఊరుకోం.నెల్లూరులోని టీడీపీ

మిగతా 2లో




# ప్రజలకు మెరుగైన విద్యుత్ సేవలు

అదే రోజు విద్యుత్తును అందించారని గూడూరులో కొంత భాగం ఎక్కువగా నష్టం జరిగిందని తెలిపారు. నెల్లూరు రూరల్ డివిజన్లో 90% అదే రోజు ఇచ్చామని నాయుడుపేట డివిజన్లో నాయుడుపేట సబ్ డివిజన్ వెంకటగిరి సబ్ డివిజన్ సూళ్లూరుపేట సబ్ డివిజన్ కొంత భాగం అదే రోజు ఇచ్చామని రాకపోకలు లేని కారణంగా సూళ్లూరుపేటలో మరుసటి రోజు ఇచ్చామని తెలిపారు.

కర్నూలు జిల్లా నుంచి వచ్చిన సూపరింటెండింగ్ ఇంజనీర్ ఉమాపతికి నెల్లూరు జిల్లా ఎంతో రుణపడి ఉంటుందని తెలియజేశారు. ఈ సైక్లోన్ లో ఉమాపతి ఎస్.ఈ. ట్రబుల్ షూటర్ అని తెలిపారు. ఎంతో కష్టమైన పనులను వారు ఈ సైక్లోన్ లో రెక్టిఫై చేశారు. మొదటి నుండి ఎస్పీడీసీఎల్ లోని వర్క్ కల్చర్ అంటే చాలా ఇష్టం అని తెలిపారు ఇక్కడ సిబ్బంది కష్ట కాలంలో చాలా యూనిట్ గా పని చేస్తారని తెలిపారు. అలాగే కన్స్ట్రక్షన్ విభాగానికి చెందిన శ్రీధర్ టీంకు ధన్యవాదాలు తెలిపారు. విద్యుత్ పునరుద్ధరణ పనుల్లో భాగంగా ఇతర జిల్లాల నుండి కర్నూలు ,కడప, అనంతపురం, వైజాగ్, విజయవాడ నుంచి వచ్చిన టీమ్స్ కు ప్రత్యేక ధన్యవాదాలుతెలిపారు. ముఖ్యమంత్రి వాలంటీర్ వ్యవస్థను ఉపయోగించుకొని కిందిస్థాయి వరకు వెళ్లి అక్కడ విద్యుత్ ఉందో లేదో తెలుసుకొని స్వయంగా మీరే చూడమని చెప్పారని తెలిపారు.

కమ్యూనికేషన్ వ్యవస్థ పూర్తిగా లేనందువల్ల చాలా ఇబ్బంది పడ్డామని తెలిపారు. నేను ఇక్కడే ఐదు రోజులు ఉండి ప్రతి డివిజన్ తిరిగానని సిబ్బంది ఎంత కష్టపడి పని చేస్తున్నారో నేను చాలా దగ్గరగా చూసానని తెలిపారు కోట వాకాడు మండలాలలో అక్కడ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వరప్రసాద్ చాలా కష్టపడి పని చేశారని తెలిపారు. అలాగే ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్ నోడల్ ఆఫీసర్స్ అయినటువంటి జగదీష్ మధుసూదన్, సుధాకర్, రాఘవేంద్రం, బాలచంద్ర వారి టీం చాలా కష్టపడి పనిచేసారని తెలిపారు. కష్టపడి పనిచేసేవారిని ఇష్టపడతారని దగ్గర తీస్తానని , పనిచేయని వారిని మొహం మీద అడుగుతారని ఇది నా మనస్తత్వం అని తెలిపారు. కొన్నిచోట్ల రివర్ లో మా విద్యుత్ పోల్స్%డ% లైన్స్ ఉండడం వల్ల అవి తెగిపడిపోయి చాలా ఇబ్బంది ఏర్పడిందని దానికి శాశ్వత పరిష్కారంగా రివర్స్ దగ్గర టవర్స్ ఏర్పాటును త్వరలో కార్యరూపం దాలుస్తామని తెలిపారు. కోస్టల్ బెల్ట్ మొత్తం త్వరలో సర్వే చేయిస్తానని ఏ ఏ గ్రామాల ఎఫెక్ట్ అవుతాయో ముందుగానే అంచనా వేసే విధంగా డేటా రెడీ చేస్తామని తెలిపారు.ఈ సందర్భంగా ముఖ్యంగా మీడియా వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నానని వారి సహకారం మరువలేనిది అని తెలిపారు. చివరిగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి, ప్రతి క్షణం పర్యవేక్షిస్తున్న ఎనర్జీ సెక్రటరీ విజయా నంద్, జెన్కో ఎండి చక్రధర్ బాబు, ఉమ్మడి జిల్లాల కలెక్టర్లకు, ఈపీడీసీఎల్ సీఎండీ పృథ్వితేజ్ గారికి, సిపిడిసిఎల్ సిఎండి పద్మ జనార్దన్ రెడ్డి, కర్నూలు ,అనంతపురం సూపరిండెండింగ్ ఇంజనీర్లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో చీఫ్ జనరల్ మేనేజర్ గురవయ్య , ఓఎస్డీ శ్రీనివాస్, నెల్లూరు జిల్లా సూపరింటెండింగ్ ఇంజనీర్ వి.విజయన్, జిల్లాలోని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్, అసిస్టెంట్ ఇంజనీర్స్ పాల్గొన్నారు.

# 2024లో సుపరిపాలన అందిస్తాం

మాట్లాడుతూ ఏ డివిజన్‌కి వెళ్లినా ప్రజల నుంచి అనూహ్య స్పందన వస్తుందన్నారు. అందరూ ఒకటే చెబుతున్నారని..ఒక్క ఛాన్స్ ఇవ్వమనిచెప్పారని,ఇచ్చేశామనిఇప్పుడు బాగా బుద్ధి వచ్చిందని,ఈ సారి ఆ ఛాన్స్ ఇచ్చే ప్రసక్తే లేదని,2024లో గెలిచేది మీరేనని ప్రజలు అనడం చాలా సంతోషంగా ఉందన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో ఉన్న ఐదేళ్లలో ఒక్క సారి కూడా విద్యుత్ చార్జీలు పెంచలేదన్నారు. కానీ వైసీపీ ప్రభుత్వంలో ఎన్నో చార్జీలు పెంచేసి,ప్రజల్ని అన్యాయం చేశారని ఆరోపించారు. అదే విధంగా ఇంటి పన్నులు, చెత్త పన్నులంటూ ప్రజల మీద మోయలేని భారాలు మోపారని ప్రజలు తమ గోడును నాకు తెలియజేస్తున్నారన్నారు. తుఫాన్ వచ్చిన సమయంలో,ప్రతీ కార్యకర్తతో ఫోన్‌లో మాట్లాడి,ఎప్పటికప్పుడు సమాచారం తెలుసుకుంటూ,ప్రజలకి అండగా ఉండాలని సూచించడం జరిగిందన్నారు. బూత్ లెవల్‌లో తెలుగుదేశం కార్యకర్తలు బ్రహ్మాండంగా పని చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమానికి ఎవరిని మేము తోలుకొని రాలేదని,అందరూ 3వ డివిజన్‌లో ఉండే ప్రజలే స్వచ్ఛందంగా పాల్గొన్నారని,వైసీపీ నాయకులకి ఆయన చురలకటించారు. రోజు రోజుకి టీడీపీ బలపడుతుందని... 2024లో తెలుగుదేశం అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ సారి ప్రజలందరికి సుపరిపాలన ఇవ్వడం జరుగుతుందని హామీ ఇచ్చారు.

ఈ సందర్భంగా టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే అనిల్‌కుమార్ యాదవ్‌పై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. టీడీపీ హయాంలో ఒక్క రూపాయి కూడా పన్ను పెంచలేదని తెలిపారు. ఈ ప్రభుత్వం వచ్చాక,ప్రజల మీద భారాలు మోపి తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తుందన్నారు. అతను రౌడీ కాదని,జోకర్ అని ఎమ్మెల్యేపై సెటైర్లు వేశారు. తుఫాన్ సమయంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు అసలు తిరగలేదని ఎమ్మెల్యే అనడం హాస్యాస్పదమన్నారు. తుఫాన్ సమయంలో,వైసీపీ వాళ్లు అడ్రస్ లేరన్నారు,తిరిగి వరద బాధితులకి అండగా నిలిచింది మేమేనని చెప్పారు. నెల్లూరులో నారాయణ పోటీ చేస్తున్నారని అనగానే,ఎమ్మెల్యేకి మైండ్ పని చేయడం లేదని, ఏదేదో మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో నియోజవర్గ పరిశీలకులు షేక్ కరిముల్లా,మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తాళ్లపాక అనురాధ,మాజీ జెడ్పిటిసి విజేత రెడ్డి ,నగర అధ్యక్షుడు మామిడాల మధు, మాజీ కార్పొరేటర్ పోత్తూరు శైలజ, డివిజన్ ప్రెసిడెంట్ రమణయ్య, డివిజన్ ఇంచార్జ్ విజయమ్మ, సుదీర్, గోవర్ధన్,శ్రీలక్ష్మి, మస్థానయ్య,మల్లి, టిడిపి ముఖ్య నేతలు తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత.



**నాయుడుపేట (మేజర్ న్యూస్):** వైయస్సార్ భీమా పథకం కింద మృతురాలి కుటుంబానికి, దహన సంస్కరణలకు పదివేల రూపాయలు అందజేసిన నాయుడుపేట మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి కటకం దీపిక. ఇటీవల తిరుపతి జిల్లా నాయుడుపేట లోని మోహన్ బాబు తోటలో నివాసం ఉంటున్న.. వేమవరం నిర్మల జ్యోతి అనే మహిళ దీపావళి క్రాకర్స్ వెలిగిస్తున్న సమయంలో ప్రమాదవశాత్తు చీరకు నిప్పు అంటుకొని తీవ్రంగా గాయపడింది. నాయుడుపేట లోని గవర్నమెంట్ హాస్పిటల్ నందు ఏఎన్ఎం నర్సుగా పనిచేస్తున్న నిర్మల జ్యోతి ఓ హాస్పిటల్ లో చికిత్స పొందుతూ మరణించిన విషయం తెలుసుకున్న నాయుడుపేట మున్సిపల్ చైర్పర్సన్ కటకం దీపిక వెంటనే వైఎస్ఆర్ బీమా పథకం ద్వారా స్వయంగా మృతురాలి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి.10,000 రూపాయలను దహన సంస్కరణలు(మట్టిఖర్చులు)కు సచివాలయ సిబ్బందితో కలిసి నిర్మల జ్యోతి కుమార్తెకు అందజేశారు.



## పరువులకి నివాళులు అర్పించిన పసుపులేటి సుధాకర్.

**బోగోలు మేజర్ న్యూస్:**-బోగోలు మండలం తిప్ప గ్రామానికి చెందిన పీట్ల దానయ్య విశ్వనాథరావుపేట పంచాయతీ గిరిజన కాలనీ చెందిన సూరయ్య అకాల మరణం చెందడంతో వారి మరణ వార్తలను తెలుసుకొని వారి పార్థివదేహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మృతుల కుటుంబ సభ్యులకు ధైర్యాన్ని చెప్పి ఆర్థిక సహాయాన్ని అందజేశారు.

## భారీ మైనింగ్ స్కాములకు అడ్డాగా ఉమ్మడి నెల్లూరు జిల్లా

కార్యాలయంలో మీడియాతో పొలిట్ బ్యూరో సభ్యుడు, మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి.స్వాతంత్ర్యం వచ్చాక దేశంలో రెండే భారీ మైనింగ్ కుంభకోణాలు. ఒకటి ఓబులాపురం ఐరన్ ఓర్ మైనింగ్ స్కామ్ అయితే మరొకటి మధుకొడా బొగ్గు స్కామ్ .ఇప్పుడు వాటి సరసన నిలిచేలా ఉమ్మడి నెల్లూరు జిల్లాలో రెండు భారీ స్కామ్ లు జరుగుతున్నాయి. ఒకటి సిలికా స్కామ్ అయితే ఇంకొకటి క్వార్ట్జ్ స్కామ్ నెల్లూరుకు ఈ స్కాములతో ఖ్యాతి తెచ్చిన ఘనత జగనన్నదే పోరాటాలకు, ఉద్యమాలకు పురిటిగడ్డ అయిన సింహపురిని మైనింగ్ కుంభకోణాలకు పుట్టినిల్లుగా మార్చారు సిలికా అక్రమ మైనింగ్ ను గూగుల్ లొకేషన్ మ్యాపులతో సహా బయటపెట్టాం. ఏపీఐఐసీ, డీకేటీ, దేవాదాయ, ప్రభుత్వ, ఎస్ఈజెడ్ భూములతో పాటు సొనకాలువల్లో సిలికాను ఎత్తేసిన స్కామ్ ను సంపూర్ణ ఆధారాలతో సహా వెలుగులోకి తెచ్చాంఈ స్కామ్ పై తిరుపతి కలెక్టర్, మైనింగ్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ, మైనింగ్ డైరెక్టర్, ఏసీబీ, సీఐడీ, గూడూరు ఆర్డీఓ, మైనింగ్ ఏడీ, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు, ఇరిగేషన్, జీఎస్టీ కౌన్సిల్, విజిలెన్స్ అండ్ ఎన్ ఫోర్స్ మెంట్, మైనింగ్ విజిలెన్స్ తో పాటు సీబీఐకి ఆధారాలతో సహా ఫిర్యాదు చేశాంగూడూరు డివిజన్ లో 81 మైన్లకు గాను ప్రస్తుతం 22 మైన్లు మాత్రమే వర్కింగ్ లో ఉన్నాయంటూ ఆర్టీఐ ద్వారా అధికారులు వెల్లడించారు81 మైన్లు కలిపి 2 వేల ఎకరాల విస్తీర్ణంలో ఉండగా, ప్రస్తుతం వర్కింగ్ లో ఉన్న 22 మైన్లు 760 ఎకరాల విస్తీర్ణంలో ఉన్నాయిఇవి కాకుండా ప్రభుత్వ, ఏపీఐఐసీ, డీకేటీ, దేవాదాయ, ఎస్ఈజెడ్, సొనకాలువలకు సంబంధించిన మొత్తం 3 వేల ఎకరాల్లో సిలికాను అక్రమంగా ఎత్తేస్తున్నారు టీడీపీ ప్రభుత్వ హయాంలో మైన్ల యజమానులకు నిబంధనల ప్రకారం వ్యాపారం స్వేచ్ఛగా చేసుకునే అవకాశం ఉండేది. వారికి నచ్చిన కంపెనీకి సిలికా విక్రయించుకుని ప్రభుత్వ పరమైన పన్నులు చెల్లించేవారు వైసీపీ అధికారంలోకి రాగానే మైన్ల యజమానులకు రూ.371 కోట్లు ఫెనాల్టీ విధించారు.తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ హయాంలో టన్నుకు రూ.100 లోపు ఉన్న మైనింగ్ పన్నును రూ.385కి పెంచారు. ఈ విధంగా పెనాల్టీలు, భారీగా పన్నులతో మైనింగ్ లీజులు కలిగిన వారిని తొక్కేశారు మొదట శేఖర్ రెడ్డి సిలికా సామ్రాజ్యాన్ని ఏలాడు. ఆ తర్వాత వామన కంపెనీ ఏకచత్రాధిపత్యంగా సిలికాను ఎత్తేసింది. ఇప్పుడు మూడో పెళ్లి కొడుకుగా శ్యాంసుందర్ రెడ్డి రంగప్రవేశం చేశాడు

బ్రోకర్లు మారినా అంతిమంగా అక్రమ సంపాదన మొత్తం తాడేపల్లి ప్యాలెస్ లోని జగన్మోహన్ రెడ్డికే చేరుతోందితాడేపల్లి ప్యాలెస్ లో ఏ2 విజయసాయిరెడ్డి రిమోట్ కంట్రోల్ ద్వారా ఈ అక్రమ మైనింగ్ సామ్రాజ్యాన్ని నడిపిస్తున్నాడు ప్రతి నెలా ఒకటి, రెండు తేదీ ల్లోపే తాడేపల్లి ప్యాలెస్ కు ఇక్కడి బ్రోకర్లు కప్పం కట్టేస్తున్నారు

## టిడిపి కార్మిక చైతన్య బస్సు యాత్రకు సన్నాహాలు



**నాయుడుపేట (మేజర్ న్యూస్):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో త్వరలో శ్రీకాకుళం నుంచి కుప్పం వరకు నిర్వహించబోవు కార్మిక చైతన్య బస్సు యాత్రకు సన్నాహాలలో భాగంగా సోమవారం నాడు నాయుడుపేట పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సూళ్లూరుపేట నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ నెలవల సుబ్రహ్మణ్యం తో టిఎన్టియుసి స్టేట్ జనరల్ సెక్రటరీ అంబూరు సింధుజ, టి.ఎన్ టి యు సి స్టేట్ వైస్ ప్రెసిడెంట్ ఏం మల్లికార్జున్ రావు లు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా నెలవల సుబ్రహ్మణ్యం వారితో మాట్లాడుతూ త్వరలో సూళ్లూరుపేట నియోజకవర్గంలో కమిటీని ఏర్పాటు చేసి కార్మికులతో సమావేశాలు నిర్వహిస్తూ వారిలో చైతన్యాన్ని నింపి కార్మికుల చైతన్య బస్సు యాత్రను విజయవంతం చేస్తామని హామీ ఇచ్చారు. గత నాలుగున్నర సంవత్సరముల జగన్ మోహన్ రెడ్డి పరిపాలనలో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై భవన మరియు రవాణా రంగాలు సంక్షోభంలోకి నెట్టి వేయబడ్డ విధానాల పట్ల కార్మికులలో అవగాహన పెంపొందిస్తామని పేర్కొన్నారు. ఈ సమావేశంలో సూళ్లూరుపేట తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ నెలవల సుబ్రహ్మణ్యం, టి ఎన్ టి యు సి స్టేట్ జనరల్ సెక్రటరీ అంబూరు సింధుజ, టిఎన్టియుసి స్టేట్ వైస్ ప్రెసిడెంట్ ఏ మల్లికార్జున రావు, స్టేట్ సెక్రటరీ దేవళ్ళ శ్రీనివాసులు, టిఎన్టియుసి కార్యవర్గ సభ్యులు సుబ్బరాజు, శ్రీనివాసులు మరియు స్థానిక తెలుగుదేశం పార్టీ నేతలు పాల్గొన్నారు.

# ఓటర్లను వాలంటీర్లు భయభ్రాంతులకు గురి చేస్తున్నారా....లేక ప్రలోభాలకు గురి చేస్తున్నారా...? అసలు ఏమి జరుగుతుంది.




**కావలి మేజర్ న్యూస్:** కావలి నియోజక వర్గ పరిధిలో పట్టణము మరియు కావలి రూరల్ ప్రాంతాల్లో పనిచేస్తున్న వాలంటీర్లు ఓటర్ల సర్వే పేరుతో ఒక వాలంటీర్ కి 50 గృహాలు వారి పరిధిలో ఉంటాయి. అయితే వాలంటీరు ప్రతి గృహానికి వెళ్లి మీకు సంక్షేమ పథకాలు అందుతున్నాయా.. లేదా.. అందితే మీకు మరల జగన్మోహన్ రెడ్డి కావాలా.. వద్దా.. అని వాలంటీరు ఆ గృహంలో ఉన్న ఓటర్లను ప్రశ్నించడం జరుగుతుంది. అయితే ఓటర్లు మాకు జగనన్నే మరల కావాలి అంటే వాలంటీరు తన ఫోన్లో యాప్ ఓపెన్ చేసి వారి పేరు మీద ఒక టిక్ మార్క్ పెట్టుకుంటున్నారు. ఇంతవరకు బాగుంది. అయితే జగనన్న అవసరం లేదు అని చెప్పిన వారికి జగనన్న ఎందుకు అవసరం లేదో.. చెప్పాలని అది మేము వ్రాసుకోవడానికి కారణం చెబితే దాన్ని మేము మార్కు చేసి పై అధికారులకు పంపించాలి అని తెలుపుతున్నారు. అయితే కారణం చెప్తే ఏమీ జరుగుతుందోఅని ఓటర్లు భయాందోళనకు గురవుతున్నారు. అనేకులు తమ భావ స్వేచ్ఛన్ని వ్యక్తపరిచే అధికారం కూడా మాకు లేదాఅని ,ఈ వాలంటీర్ వ్యవస్థని ప్రశ్నిస్తున్నారు. ఈ విధంగా వాలంటీర్లు ఓటర్లను భయభ్రాంతులకు గురిచేయడం ఎంతవరకు సమంజసము అని ప్రజలు ప్రజా సంఘాలు కొంతమంది ఓటర్లు బాహ్యాంగా చెప్పుకోవడం, ఈ చర్చ కావలి నియోజక వర్గంలో ఒక చర్చనీయాంశంగా మారింది. అయితే కొంతమందికి ఈ వాలంటీర్ వ్యవస్థ ఇష్టం లేకపోయినప్పటికీ ప్రభుత్వానికి భయపడి, ప్రశ్నిస్తే ఏమి జరుగుతుందోనని భయాందోళనలో సామాన్య ప్రజలు మౌనంగా ఉండిపోయారని ఒక చర్చ అయితే వీటిపై జరుగుతుంది. ఓటరు వాలంటరీ అడిగిన ప్రశ్నకు జగనన్న వద్దు అన్నప్పుడు ఆ ఓటరుఫోటోలు తీసుకోవడం , వారి ఆధార్ కార్డు తీసుకోవడం వల్ల అతను పెన్షన్ పోతుందనోలేక రైతు భరోసా రాదుఅని ప్రభుత్వ పథకాలు నిలిపివేస్తారని ఏమి జరుగుతుందోనని చాలామంది ఓటర్లు భయపడి అవును అని వాలంటీర్ దగ్గర చెబుతూ, మరల ఏమి జరుగుతుందోననే భయాందోళనకు గురవుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం వాలంటరీ వ్యవస్థ ప్రవేశపెట్టింది ప్రజలకు ప్రభుత్వం ద్వారా సంక్షేమ పథకాలు అందించాలే కానీ, అంతేకాకుండా అర్హులుగా ఉండివారికి సంక్షేమ పథకాలు రాకుండా ఉంటే వారికి ప్రభుత్వానికి వాలంటీర్ సిఫారస్తు చేయాలే తప్పఇటువంటి కార్యక్రమాలకు పాల్పడకూడదని ప్రజలు ప్రజాసంఘాలు, ప్రతిపక్షాలు విమర్శిస్తున్నాయి. ప్రజలు తన భావ స్వేచ్ఛను కోల్పోయి ఏమి చెబితే ఏమి జరుగుతుందోనని ఓటరు తన తీర్పు వచ్చినప్పుడు వెల్లడించేందుకు సిద్ధంగా ఉన్నట్లు వారి మనోభావాలను బట్టి అర్థమవుతుందని విశ్లేషకులు అంటున్నారు .ఏది ఏమైనప్పటికీ రాబోవు 2024 అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు ఎవరికి పట్టం కడతారో వేచి చూడాల్సిన సమయం త్వరలోనే ఉందని, ప్రజల తీర్పు ఈసారి ఊహించని రీతిలో ఉంటుందని భావిస్తున్నారు. వీటిపై ఉన్నత అధికారులు సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై తగు చర్యలు తీసుకోవాలని కోరుకుంటున్నారు.

## టిడిపి కార్యకర్త షేక్ రఫీకి నివాళులర్పించిన కావ్య కృష్ణారెడ్డి.



**కావలి మేజర్ న్యూస్:** కావలి పట్టణంలో స్థానిక మున్సిపల్ ఎనిమిదో వార్డు తెలుగుదేశం పార్టీ కార్యకర్త షేక్ రఫీ సోమవారం మరణించారు విషయం తెలుసుకున్న ప్రముఖ పారిశ్రామికవేత్త తెలుగుదేశం పార్టీ నాయకులు కావ్య కృష్ణారెడ్డి వారి గృహానికి వెళ్లి వారి భౌతిక కాయానికి పూలమాలలు వేసి సంతాపం తెలిపారు. అనంతరం వారి కుటుంబ సభ్యులతో కొద్దిసేపు మాట్లాడి మరణానికి కారణాలు అడిగి తెలుసుకున్నారు. వాళ్ళ కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## తెలుగుదేశం పార్టీ కార్యకర్త రఫీకి సంతాపం తెలిపిన మాలేపాటి.



**కావలి మేజర్ న్యూస్** :కావలి పట్టణ 8వ వార్డు తెలుగుదేశం పార్టీ కార్యకర్త షేక్ రఫీ సోమవారం అకాల మరణం చెందారు. వారి మృతదేహాన్ని కావలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు దర్శించి సంతాపం తెలియజేశారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా వీరితోపాటు రాష్ట్ర మైనారిటీ విభాగం కార్యనిర్వాక కార్యదర్శి షేక్ మస్తాన్, కావలి పట్టణ ముస్లిం మైనారిటీ అధ్యక్షులు అబ్దుల్ రహీం, వార్డు అధ్యక్షులు వెలువు మోహన్, ప్రధాన కార్యదర్శి మన్సూర్, చాంద్ బాషా, గౌస్ బాషా, వాజిద్, ఫిరోజ్, యానాది మరికొంతమంది ముస్లిం సోదర సోదరీమణులు ఉన్నారు.

## కావలి కాలువకు వెంటనే నీటిని విడుదల చేయాలి.

### సోమశిల మాజీ ప్రాజెక్ట్ చైర్మన్



**కావలి మేజర్ న్యూస్:** కావలి నియోజకవర్గం రైతులకు తక్షణమే సోమశిల ప్రాజెక్టు నీటిని కావలి కాలువకు విడుదల చేయాలని సోమవారం సోమశిల ప్రాజెక్టు మాజీ చైర్మన్ కల్లగుంట మధుబాబు నాయుడు మరియు మాజీ కమిటీ మెంబర్లు కావలి ఆర్డిఓ సీనా నాయక్ ని కలిసి సోమవారం వినతి పత్రాన్ని అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ, కావలి కాలువకు ప్రస్తుతం ఉన్న ఆయుకట్టు లక్ష ఎకరాలు 75 వేల ఎకరాలు స్థిరీకరణ ఉన్న ఈ ఆయుకట్టుకు కనీసం ఆ 75 వేల ఎకరంలకు నీరు ఇవ్వాలని వారు కోరారు. 75 వేల ఎకరంలకు 7.5 టీఎంసీల నీరు అవసరం ఉందని ఆ నీటిని కేటాయింపు చేసి నీటిని విడుదల చేయాలని ఆర్డీవోను కోరారు. ఈ కార్యక్రమంలో పి మధు రెడ్డి ,మాజీ సోమశిల ప్రాజెక్టు వైస్ చైర్మన్ దగ్గుమాటి మాల్యాద్రి రెడ్డి ,మాజీ కావలి కాలువ డిసి చైర్మన్ పున్నూరు భాస్కర్ రెడ్డి మాజీ సిబిఆర్ చైర్మన్ స్వర్ణ కొండప నాయుడు రైతు నాయకుడు లింగంగుంట దశయ్య నాయుడు మాజీ నీటి సంఘం అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# మల్లాంలో నేడు లక్ష దీపోత్సవ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి.

### శాంతి కళ్యాణం,పుష్పయాగంలో పాల్గొని,దర్శించండి. తరించండి.

### ఆలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్ చిల్లకూరు సాయికుమార్ రెడ్డి.



**చిట్టమూరు మేజర్ న్యూస్** తిరుపతి జిల్లా,చిట్టమూరు మండలం,మల్లాంలోని వళ్ళీ, దేవసేనా సమేత స్వయంభు శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో నేడు మంగళవారం నిర్వహించనున్న లక్ష దీపోత్సవ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆలయ ట్రస్టు బోర్డు చైర్మన్ చిల్లకూరు సాయికుమార్ రెడ్డి కోరారు.నేడు మంగళవారం కార్తీక బహుళ అమావాస్య సందర్భంగా సాయంత్రం 6 గంటలకు పదివేల ప్రమిదలలో లక్ష ఒత్తులతో లక్షదీపోత్సవం,సాయంత్రం 7 గంటలకు శ్రీ కామాక్షి దేవి సమేత కోమలేశ్వర స్వామి,వళ్ళీ,దేవసేనా సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి శాంతి కళ్యాణం,పుష్పయాగాన్ని అత్యంత వైభవంగా భక్తిశ్రద్ధలతో కన్నుల పండువగా నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమానికి హాజరైన భక్తుల స్వహస్తాలతో సైకత,మరకత శివలింగాలకు సాలగ్రామ అభిషేకాలు నిర్వహించి అర్చనలు చేయనున్నట్లు కూడా తెలిపారు.లక్ష జ్యోతులు,లింగార్చనలోని దీపాలను కార్తీక వ్రత విమోచన సందర్భంగా స్వామివారి కోనేరులో భక్తులచే దీపాలు వదిలే కార్యక్రమాన్ని కూడా చేపట్టనున్నట్లు చెప్పారు.లక్ష దీపోత్సవ కార్యక్రమానికి వేలాదిగా భక్తులు తరలివచ్చి, పాల్గొని,దర్శించి,తరించి, జయప్రదం చేయాలని చైర్మన్ సాయి రెడ్డి కోరారు.కార్యక్రమానికి విచ్చేయనున్న భక్తులు అన్నదాన కార్యక్రమంలో పాల్గొని తీర్థ,ప్రసాదాలు స్వీకరించాలని కోరారు.

# మీచౌంగ్ తుపాన్" లో నష్ట పోయిన రైతులకు ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలి.

**గూడూరు రూరల్ .మేజర్ న్యూస్.** మీచౌంగ్ తుఫాను వలన గూడూరు మండల పరిధిలోని గ్రామాల్లో నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని సీ.పీ.యం. జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు డిమాండ్ చేశారు. సోమవారం త సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద సీ.పీ.ఎం.పార్టీ, వ్యవసాయ కార్మిక సంఘం, కౌలు రైతు సంఘం, సి.ఐ.టి.యు. సంఘాల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీ.పీ.ఎం.పార్టీ. జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు మాట్లాడుతూ రైతులు,కౌలు రైతులు, వేసిన వరి నార్లు ఇటీవల వచ్చిన తుఫాను, వరద, తాకిడికి,కొట్టుకుపోవడం జరిగిందని, ఆయన తెలిపారు. అదేవిదంగా పొలాలుల్లో వరద వలన ఇసుక మెట్లు వచ్చి చేరిందన్నారు. దీనితో ప్రతి రైతు సుమారు 10వేలు నుండి 25 వేల రూపాయలు వరకు నష్టపోవడం జరిగిందన్నారు. ఇకనైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి రైతులకు ఉచితంగా వరి విత్తనాలు, నష్ట పరిహారాన్ని, వెంటనే చెల్లించాలన్నారు. అనంతరం సీ.పీ.ఎం.సెంట్రల్ శాఖా కార్యదర్శి జోగి శివకుమార్ మాట్లడుతూ గూడూరు పట్టణ%శీ% లోని జాక్కా వెంకయ్య శ్రామిక నగర్ లో నివసిస్తున్న 24 కుటుంబాలకు ప్రభుత్వం ప్రకటించిన వరద సాయం అందలేదని, వెంటనే సంబంధిత అధికారులు అందచేయాలని, నష్టపోయిన రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు



సబ్ కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలోసీ.పీ.ఎం.పార్టీ నాయకులు బి.వి.రమణయ్య, యస్. సురేష్ , బి.చంద్రయ్య, ఆడపాల ప్రసాద్ , పామంజీ మణి, గుర్రం రమణయ్య, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికులకు అమలుకాని ముఖ్యమంత్రి హామీలు -27నుండి నిరవధికసమ్మె -ఏఐటియుసి నేతలు



**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** మున్సిపల్ కార్మికులకు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పాదయాత్ర సందర్భంగా ఇచ్చిన హామీలు, పాలనాపగ్గాలు చేపట్టాక ఇచ్చిన హామీలు అమలుకునోచుకోలేదని, ఎన్నిదఫాలు విన్నవించినా, ఆందోళనలకు దిగినా స్పందించనందున అనివార్యమై ఈనెల 27వతేదీనుండి నిరవధిక సమ్మెకు తమ యూనియన్ అధిష్టానం నిర్ణయించిందని ఏఐటియుసి అనుబంధ మున్సిపల్ కార్మికుల సంఘం కార్యదర్శి బి.హజరత్తయ్య, జిల్లా నాయకులు జె.నాగరాజులు పేర్కొన్నారు. రాష్ట్ర కమిటీ పిలుపులోభాగంగా సోమవారం ఆత్మకూరులోని మున్సిపల్ కార్యాలయంలో ఎదుట వారు ధర్నా నిర్వహించారు. కమీషనర్ బి.నాగేశ్వరరావుకు వారు వినతిపత్రం అందజేశారు. ఈధర్నా సందర్భంగా హజరత్తయ్య మాట్లాడుతూ గత ఎన్నికలకు ముందు పాదయాత్ర నిర్వహించిన జగన్మోహన్‌రెడ్డి తాను అధికారంలోకి వచ్చిన వెంటనే మున్సిపల్ కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ కార్మికులను రెగ్యులర్ చేస్తానని, సమానపనికిసమానవేతనం ఇస్తామని హామీ ఇవ్వగా ఈనాటికీ అమలుకు నోచుకోలేదన్నారు. తాము ప్రభుత్వ ఉద్యోగులమంటూ తమ కుటుంబాల్లో సంక్షేమపథకాలు వర్తింపజేయడం లేదని ఆవేదనతో తెలిపారు. కరోనా సమయంలో కార్మికులు పలువురు మృతిచెందగా ఒక్కో కుటుంబానికి 10లక్షల రూపాయల ఆర్థికసాయమందిస్తామన్నారని, ఈనాటివరకు 10పైసలు కూడా చెల్లించలేదని, కనీసవేతనాలివ్వనందున చాలీచాలని వేతనాలతో నానా అవస్థలు పడుతుండగా పారిశుధ్యకార్మికులకు వేతనం 18వేలుగా పెంచారని, ఇతర విభాగాల్లోని కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ కార్మికులకు ఈపెంపు వర్తించేదిలేదన్నారని, వారి అవస్థలు పట్టవా అని ప్రశ్నించారు. కార్మికులపట్ల ప్రభుత్వం అత్యంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నందున తమ యూనియన్ రాష్ట్రకమిటీ పిలుపుమేరకు ఈనెల 27వతేదీ విజయవాడలో పెద్దఎత్తున ధర్నా నిర్వహిస్తామని, అదేరోజునుండి నిరవధిక సమ్మెకు దిగుతామని హజరత్తయ్య పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో యూనియన్ నాయకులు చెంచయ్య, నాగేంద్ర, మధు,పలువురు కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## .వరదబాధితులకు సరుకులు పంపిణీ చేసిన కౌన్సిలర్ నౌషాద్‌బేగమ్



**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆత్మకూరు పట్టణంలోని 7వవార్డు పరిధిలో ఇటీవల సంభవించిన తుఫాన్ ప్రభావంతో ఇబ్బందిపడిన బాధితులకు సోమవారం మున్సిపల్ కౌన్సిలర్ సయ్యద్ నౌషాద్‌బేగమ్ చేతులమీదుగా బియ్యం పంపిణీ చేశారు. ఇటీవల తుఫాన్ ప్రభావంతో భారీ వర్షాలు కురవగా 7వవార్డు పరిధిలో అనేకమంది ఇళ్ళలోకి నీరురావడం, చెట్లు విరిగి ఇళ్ళపై పడడం తదితరాలతో తీవ్రంగా ఇబ్బందిపడ్డారు. తుఫాన్‌బాధితులకు ఒక్కో కుటుంబానికి 20 కెజిల బియ్యం, ఒక కెజి కందిపప్పును ఉచితంగా అందించేలా ప్రభుత్వం నిర్ణయించగా ఆమేరకు అధికారులు ఆ సరుకులను వార్డుకు తరలించగా కౌన్సిలర్ నౌషాద్‌బేమ్ బాధితులకు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ తుఫాన్ ప్రభావంతో ఇబ్బందిపడిన వారి పరిస్థితిని గమనించిన ముఖ్యమంత్రి బియ్యం, కందిపప్పు ఉచితంగా పంపిణీచేసేలా నిర్ణయించారని, బాధిత కుటుంబాలకు త్వరలో నగదును కూడా అందజేయనున్నారని పేర్కొంటూ బాధితులను ఆదుకుంటున్న ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి నౌషాద్‌బేగమ్ కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో సచివాలయ అడ్మిన్ సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# ఆడుదాం ఆంధ్రాటోర్నమెంట్స్‌లో విరివిగా పాల్గొనాలి -ఎంపిడివో ఐజాక్‌ప్రవీణ్





**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఆడుదాం ఆంధ్రా టోర్నమెంట్స్‌లో ఆసక్తిగల క్రీడాకారులంతా విరివిగా పాల్గొనాలని ఆత్మకూరు ఎంపిడివో పి.ఐజాక్‌ప్రవీణ్ కోరారు. ఆయన సోమవారం మండలంలోని మురుగుళ్ళ, మహిమలూరుల్లో క్రీడా మైదానాలను చదునుచేయించడం, తదితర పనులను స్వయంగా దగ్గరుండి చేయించారు. ఈనెల15వతేదీ నుండి ఆడుదాం ఆంధ్రా కార్యక్రమంలో భాగంగా ఆటల పోటీలు ప్రారంభిస్తామని ఎంపిడివో వెల్లడించారు. ఈ ఆటలపోటీలను గురించి ఇప్పటికే గ్రామాల్లో ప్రచారం చేయించామని, ఆసక్తిగలవారంతా పాల్గొనేలా కోరామన్నారు. ప్రభుత్వం ఆటలు,క్రీడలను మరింతగా ప్రోత్సహించాలన్న లక్ష్యంగా అత్యంత ప్రతిష్టాత్మకంగా ఆడుదాంఆంధ్రా టోర్నమెంట్స్ నిర్వహించేలా నిర్ణయించిందన్నారు. మండలంలోని అన్నిసచివాలయాల స్థాయిలో ఈనెల15వతేదీ నుండి పోటీలు నిర్వహిస్తామన్నారు. పోటీల్లో వాలీబాల్, క్రికెట్, కబడ్డీ, షటిల్‌బ్యాడ్మింటన్, ఖోఖో ఆటలుంటాయన్నారు. ఇప్పటికే ఆసక్తిగలవారందరి పేర్లను నమోదుచేయిస్తున్నామని ఐజాక్‌ప్రవీణ్ పేర్కొన్నారు. 15సంవత్సరాల వయసు పైబడిన ప్రతి ఒక్కరూ ఈటోర్నమెంట్స్‌లో పాల్గొనేందుకు అర్హులని ఆయన తెలిపారు. ఒక్కొక్కరు రెండింటికి మించి ఆటల్లో పాల్గొనరాదన్నారు. పురుషులకు. మహిళలకు వేర్వేరుగా పోటీలు నిర్వహిస్తామన్నారు. సచివాలయ పరిధిలో నిలిచే విజేతలను మండలస్థాయికి ఎంపికచేస్తామని, అనంతరం అక్కడ నియోజకవర్గస్థాయికి, తదుపరి జిల్లా స్థాయికి ఎంపికచేస్తామని ఎండివో తెలిపారు. ప్రభుత్వమే అవసరమైన ఆట వస్తువులను సమకూరుస్తుందని ఎంపిడివో వివరించారు. ఔత్సాహిక క్రీడాకారులంతా అధికంగా ఈ టోర్నమెంట్స్‌లో పాల్గొనాలని ఐజాక్‌ప్రవీణ్ కోరారు. ఆటలపోటీల నిర్వహణకోసం సచివాలయాల పరిధిలో క్రీడామైదానాలను సిద్ధం చేస్తున్నామని ఐజాక్‌ప్రవీణ్ తెలిపారు. క్రీడాకారులతోపాటు ప్రజలు కూడా విరివిగా పాల్గొని తిలకించాలని ఆయన కోరారు. ఈకార్యక్రమంలో మహిమలూరు సర్పంచ్ పి.చంద్రశేఖర్, పంచాయతీ కార్యదర్శి పి.భాస్కరరావు, పియుటి, తదితరులు పాల్గొన్నారు.

# స్కూలు ముంగిట ఆందోళనకరంగా సైడుకాలువ

**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆత్మకూరు పట్టణంలోని రవితేజ కళ్యాణమండపం సమీపంలోని శ్రీచైతన్య స్కూలు ముంగిట రోడ్డుఅంచున సరైన సైడు కాలువలేకపోగా సిమెంటు రోడ్డు కావడంతో ప్రక్కన లోతైన అంచు కాలువగా నీరు వెళుతుండగా ఆందోళనకరంగా కన్పిస్తోంది. రోడ్డుకు అంచుగోడ లేనందున లోతుగా కాలువ ఉండడంతో విద్యార్థులు ప్రమాదవశాత్తు జారిపడే అవకాశం ఉంది. అదీగాక ఈకాలువలో నీరు సక్రమంగా సాఫీగా వెళ్ళే పరిస్థితి లేనందున నిల్వ ఉంటూ బురదగా దుర్గంధభరితంగా ఉంటోంది. నిత్యం విద్యార్థులు, ఆమార్గాన వెళ్ళే జనాలు ఇబ్బందిపడే పరిస్థితి కన్పిస్తోంది. ఈకాలువ విషయం, అక్కడ పాఠశాల ఎదుట ఆందోళనకర పరిస్థితి గురించి అధికారుల దృష్టికి తీసుకెళ్ళినా పట్టించుకోలేదు. పాలకులు తరచూ చూస్తూనే ఉన్నా ఏమాత్రం స్పందించడం లేదు. మరి ఇప్పటికైనా అక్కడి పరిస్థితి గమనించి కాలువ నిర్మించడం, అంచున రక్షణగోడలు నిర్మించడం తదితర చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.



# మలుపులవద్ద ఆందోళనకరంగా చెట్లు







## -ఆందోళనకరంగా వాహనకారులు

**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆత్మకూరు సోమశిల మార్గంలో రహదారి మలుపుల వద్ద చెట్లు ఆందోళనకరంగా ఉన్నాయని వాహనకారులు వాపోతున్నారు. రోడ్డుకిరువైపులా చెట్లు బాగా పెరిగి ఉన్నందున మలుపుల వద్ద ఎదురు వచ్చే వాహనాలు కన్పించకుండా అకస్మాత్తుగా వస్తుంటాయని, దాంతో ప్రమాదాలు జరుగుతుంటాయని వాహనకారులు ,ప్రధానంగా ద్విచక్రవాహనకారులు చెబుతున్నారు. అడుగడుగునా రోడ్డుకు సగానికి చెట్లు కమ్ముకొని ఆందోళనకరంగా ఉన్నాయి. ఎదురెదురు వాహనాలు వచ్చినపుడు తీవ్రంగా ఇబ్బందిపడడంతోపాటు ప్రమాదాలు జరిగే పరిస్థితి ఉంది.ఇలాంటి సమస్యలను గురించి సంబంధిత అధికారులు పట్టించుకునే పరిస్థితి లేకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుంటారని వాహనకారులు ఆవేదనతో చెబుతున్నారు. రోడ్డుకు ఇరువైపులా పెరిగే చెట్లను తరచూ తొలగించాలని, మలుపుల వద్ద వెంటనే వాటి కొమ్మలు కొట్టి ప్రమాదకర పరిస్థితులను తప్పించాలని వాహనకారులు కోరుతున్నారు. ఇలాంటి సమస్యలు కూడా ఎవరో ఒకరు చెప్పేంతవరకు అధికారులు పట్టించుకునే పరిస్థితి లేదా అని పలువురు వాహనకారులు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించాలని కోరుతున్నారు.

# ఆత్మీయ బంధువు అబ్దుల్ రెహమాన్ కు జన్మదిన శుభాకాంక్షలు వెల్లువ.






## నెల్లూరు బారాషాహిద్, కసుమూరు దర్గాలలో ప్రత్యేక ప్రార్ధనలు.

**చిట్టమూరు మేజర్ న్యూస్** తిరుపతి జిల్లా వక్ఫ్ బోర్డు డైరెక్టర్ ఎస్ కె అబ్దుల్ రెహమాన్ జన్మదినం సందర్భంగా శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. సోమవారం ఆయన జన్మదినాన్ని పురస్కరించుకుని స్నేహితులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులు పలువురు శుభాకాంక్షలు తెలిపారు. నెల్లూరు బారాషాహిద్ దర్గా, కసుమూరు దర్గాలలో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. మంచితనం,మానవత్వానికి మారుపేరుగా,కష్టం విలువ తెలిసి,ఉన్నంతలో సాయం చేయడమే తప్ప కీడు చేయని ఆత్మీయ బంధువు అబ్దుల్ రెహమాన్ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని,మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని మిత్రులు ఆకాంక్షించారు. రెహమాన్ పుట్టినరోజును పవిత్ర పుణ్యక్షేత్రాలలో ప్రత్యేక ప్రార్ధనలతో అందరూ కలసి జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ కె అబ్దుల్ రషీద్, కట్టుబోయిన జయచంద్రయ్య, ఎస్ కె రహంతుల్లా,షేక్ సుభాష్,ఎస్ కె ఖాదర్ వల్లీ,మిత్రులు,కుటుంబ సభ్యులు పలువురు శుభాకాంక్షలు తెలియజేసి, జన్మదిన వేడుకలలో పాల్గొన్నారు.

## గర్భిణీ స్త్రీలకు భోజనాల పంపిణీ.



**గూడూరు రూరల్** .మేజర్ న్యూస్ జనవిజ్ఞాన వేదిక అధ్వర్యంలో సోమవారం గూడూరు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి లో మనపాటి శ్రీనివాసులు దాత్రుత్వంలో గర్భిణీ స్త్రీలకు భోజనాలు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆస్పత్రి సూపరింటెండెంట్ షరీనా . డాక్టర్ రాజా పాల్గొన్నారు. డాక్టర్ షరీనా గర్భవతులు తీసుకోవలసిన జాగ్రత్తలు మరియు కొన్ని సూచనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జె.వి.వి.నాయకులు నాగరాజు,చెంచునారాయణ, ప్రభాకర్, ఇబ్రహీం,బాబు, జగదీష్,సాయి, రామమోహనరావు పాల్గొన్నారు.

## సిద్దేశ్వరం లో మేకపాటి దంపతులు ప్రత్యేక పూజలు




**సీతారామపురం మేజర్ న్యూస్** చివరి కార్తీక సోమవారం సందర్భంగా సీతారామ పురం మండలం లోని ప్రముఖ పుణ్య క్షేత్రం సిద్దేశ్వరం లో ఉదయగిరి నియోజకవర్గం సమన్వయ కర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి అయన సతీమణి శ్రీదేవి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయ పూజారులు వారికి స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. తొలుత ధ్వజ స్తంభం వద్ద కార్తీక దీపాలు వెలిగించారు. అనంతరం శివాలయం వద్ద పూజలు, అభిషేకం నిర్వహించి శివుణ్ణి దర్శించు కున్నారు. ఇష్ట కామేశ్వరి ఆలయం లో అమ్మవారి దగ్గర కుంకుమార్చన చేసి ఇష్ట కామేశ్వరి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాసినాయన ఆలయం వద్ద పూజలు నిర్వహించి తీర్ద ప్రసాదాలు అందుకున్నారు.ఈ కార్యక్రమం లో శేషారెడ్డి, సొసైటీ అధ్యక్షులు తిరుపాలు, వైస్సార్సీపీ జిల్లా ఉపాధ్యక్షులు పానేం రమణయ్య, జేసీయస్ కన్వినర్ బాలినేని మాబయ్య, దేవమ్మ చెరువు ఉప సర్పంచ్ లకిడి బ్రమ్మయ్య వైస్సార్సీపీ నాయకులు గంగాధర్ రెడ్డి, త్రినాధ్ రెడ్డి, నరసింహ రెడ్డి, వెంకటేశ్వర్లు రెడ్డి,జనార్ధన్ రెడ్డి, వెంకటరెడ్డి, తిరుపతయ్య,శేఖర్ రాజు థామస్, అల్లూరు రెడ్డి,శ్రీను,రాజా,జైపాల్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి కుటుంబాన్ని ఆదుకోవాలి.



**విడవలూరు మేజర్ న్యూస్.** తుఫాన్ కి నష్టపోయిన ప్రతి కుటుంబాన్ని ఆదుకోవాలని జనసేన పార్టీ నాయకులు కోరారు ఈ మేరకు సోమవారం తహసిల్దార్ కు వినతి పత్రాన్ని అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల వచ్చిన మిచా%శీ%గ్ తుఫాన్ కారణంగా విడవలూరు మండలంలో అనేక గ్రామాలు నీటమునిగాయి.స్పందించిన ప్రభుత్వం నీట మునిగిన ప్రతీ కుటుంబానికి 2500/వంతున తక్షణ ఆర్థికసహాయం చేయమంది.కానీ కొద్ది మంది అధికార పార్టీ నాయకులు అధికారులతో కలిసి తమ చేతివాటం ప్రదర్శించడం ద్వారా నిజమైన లబ్దిదారులకు న్యాయం జరగలేదన్నారు.ఈ కార్యక్రమంలో కోవూరు నియోజకవర్గ జనసేన నాయకులు శ్రీనాథ్, శ్రీనివాసులు రెడ్డి , గుడి హరి రెడ్డి జిల్లా ఉపధ్యక్షుడు సుధీర్,జిల్లా ప్రధాన కార్యదర్శి ముల్లా మున్వర్ బాషా,కోవూరు,బుచ్చిమండల అధ్యక్షులు అల్తాఫ్,మాధవ్ మరియు జన సైనికులు పాల్గొన్నారు.

## జీసస్ గివింగ్ హెూలీ లైఫ్ మినిస్ట్రీస్ లో క్రిస్మస్ వేడుకలు.



**ముత్తుకూరు, డిసెంబర్ 11 ( మేజర్ న్యూస్)** నేలటూరు దళితవాడ జీసస్ గివింగ్ హెూలీ లైఫ్ మినిస్ట్రీస్ వేదిక గా ముందస్తు క్రిస్మస్ వేడుకలు సోమవారం నిర్వహించారు. రాష్ట్ర పాస్టర్స్ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి పాస్టర్ జె జెర్మియా ఆధ్వర్యంలో ఈ వేడుకలు జరిగినాయి. ఇండియన్ క్రిస్టియన్ బోర్డ్ రాష్ట్ర అధ్యక్షులు ప్రేమ కుమార్, పాస్టర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు డి రాజశేఖర్, కోశాధికారి డాక్టర్ ఎస్ భాస్కరయ్య, ఇండియన్ క్రిస్టియన్ బోర్డ్ జిల్లా అధ్యక్షరాలు ప్రమీల రాజశేఖర్, కార్యదర్శి జి వాణి జెర్మియా, వైఎస్ఆర్సిపి జిల్లా క్రిస్టియన్ సెల్ అధ్యక్షులు ఎల్ స్వరాజ్, పాస్టర్స్ ఆనంద భాస్కర్, యేసు రత్నం, మోసేపు, దైవ సేవకులతో పాటు సతీమణులు విచ్చేశారు. కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. చిన్న పిల్లలు మధ్య ఈ కార్యక్రమాన్ని నిర్వాహకులు నిర్వహించారు. హాజరైన ప్రముఖులకు సన్మాన కార్యక్రమాలతో పాటు కానుకలు పంపిణీ జరిగింది. ఏసుక్రీస్తు స్మరించుకుంటూ దైవ ప్రార్థనలు చేశారు. క్రిస్మస్ పండుగ ప్రాముఖ్యత ,విశిష్టతను తెలియజేశారు. కార్యక్రమం నిర్వహించిన పాస్టర్ జెర్మియా ను అభినందించినారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతూ యేసు క్రీస్తు లోక సంరక్షకుడని అన్నారు . ఆయన మార్గం శాంతియుతమన్నారు . ఏసుక్రీస్తు సహనం ఓర్పుతో మెలిగారని అదే బాటలో అందరం నడవాలని రాష్ట్ర అధ్యక్షులు పేర్కొన్నారు . ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## నంది నాటకోత్సవాల న్యాయనిర్ణేతల జ్యూరీ సభ్యునిగా నవజ్యోతి మల్లెన్న.



**కావలి మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న నంది నాటకోత్సవాల జ్యూరీ సభ్యునిగా కావలి పట్టణానికి చెందిన ప్రముఖ నాటక రచయిత, దర్శకులు, నాటకపరిషత్ నిర్వాహకులు ఏవి మల్లేశ్వరరావును రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. డిసెంబర్ 23వ తేదీ నుండి 29వ తేదీ వరకు గుంటూరు నగరంలోని విజ్ఞాన్ కళా మందిర్ లో నంది నాటక పోటీలు జరుగనున్నాయి. గత నాలుగు దశాబ్దాలుగా నవజ్యోతి మల్లెన్నగా ప్రసిద్దుడైన మల్లేశ్వరరావు జిల్లాలోని నలుమూలలా నాటకాల దర్శకునిగా అనేక మంది నటులను తయారుచేసారు. వాటిలో పలువురు సినిమా మరియు బుల్లితెర పరిశ్రమలలో నిలద్రొక్కుకున్నారు. వారు స్వయంగా రచించి, దర్శకత్వం వహించిన నాటికలు బంగారు నంది బహుమతులతో పాటు వివిధ ప్రతిష్టాత్మక అవార్డులు పొందాయి. వారు రచించిన నాటకాలపై పరిశోధన చేసినవారిలో ఇద్దరు డాక్టరేట్లు పొందారు. ఈరోజు విజయవాడలో ప్రముఖ నటులు, ఫిల్మ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పోసాని మురళీకృష్ణ అధ్యక్షతన జరిగిన జ్యూరీ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ ఆహ్వానం మేరకు పాల్గొన్న మల్లేశ్వరరావు జ్యూరీ సభ్యునిగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా డిఆర్ కళాపరిషత్ గౌరవ అధ్యక్షులు మన్నెమేల గోవిందరెడ్డి, అధ్యక్షులు డాక్టర్ బెజవాడ రవికుమార్, ప్రధాన కార్యదర్శి, విశ్రాంత తహసీల్దార్ సూరిశెట్టి హరనాథ్, రెడ్ క్రాస్ భాద్యులు రవిప్రకాష్, ప్రసన్నాంజనేయులు, నవజ్యోతి సభ్యులు విజయభాస్కర్, నచికేత్ తదితరులు మల్లేశ్వరరావు కు అభినందనలు తెలిపారు.

# భక్తిశ్రద్ధలతో కార్తీక మాస పూజలు..వన భోజనాలు..



పీఠాధిపతులు. శ్రీ రాజరాజేశ్వరానంద స్వామి..

**సంగం.మేజర్ న్యూస్.** మండల కేంద్రమైన సంగం తిరుమన తిప్ప కొండ పై వెలసి ఉన్న శ్రీ రాజరాజేశ్వరి దేవి సమేత శ్రీ కాశి విశ్వేశ్వర స్వామి దేవస్థానము అమ్మవారి పీఠాధిపతులు శ్రీ రాజ రాజేశ్వరా నంద స్వామి ఆధ్వర్యంలో ఆలయంలో ఆర్యవైశ్య చే వన భోజన కార్యక్రమం నాలుగోవ సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్యులు కదం తొక్కి ఐక్యత చాటి చెప్పారు. అట్టహాసంగా ఆర్యవైశ్య కార్తీక వనభోజన సమారాధన నిర్వహించారు. ఆర్యవైశ్య కుటుంబాలు రాజరాజేశ్వరి గుడిలో వెల్లివిరిసిన ఆధ్యాత్మికతభక్తిశ్రద్ధలతో కార్తీక మాస పూజలు.వన భోజనాలు విజయవంతం చేశారు.ఆర్యవైశ్య కుటుంబ సభ్యులు, ఆర్యవైశ్యుల ఐకమత్యానికి నిదర్శనంగా కదలి వచ్చారు..ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో తలపెట్టిన ఆర్యవైశ్య కార్తీకమాసాలు అట్టహాసంగా జరిగాయి. భక్తిశ్రద్ధలతో హెూమం నిర్వహించారు. పీఠాధిపతులు శ్రీ రాజేశ్వర నంద స్వామి హెూమం యొక్క విశిష్టత గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య నాయకులు వేమ మల్లికార్జునరావు, గునుపూడి గిరి, గునుపూడి రాజశేఖర్,శ్రీరామ్,దుగ్గి అనిల్, ఎం వి గుప్తా, మెంటా శ్రీధర్, చెంచులు, గర్రె సుధాకర్.ప్రసాద్.ప్రభాకర్.తదితరులు పాల్గొన్నారు.

# సోమేశ్వర ఆలయ పూర్వ వైభవానికి కృషి

### పర్యాటక అభివృద్ధి పై దృష్టి

### 14న పనుల శంకుస్థాపన

### ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి




**అనంతసాగరం (మేజర్ న్యూస్)** దక్షిణ కాశీగా ప్రఖ్యాతిగాంచిన పెన్నా తీరాన, సోమశిల ప్రాజెక్టు నడిబొడ్డన వెలసి ఉన్న సోమేశ్వర ఆలయ పూర్వ వైభవానికి కృషి చేస్తామని, సమాంతరంగా పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు దృష్టి సారించామని ఆత్మకూరు నియోజకవర్గం శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి అన్నారు. సోమవారం సోమశిల కు ఆయన విచ్చేశారు. కార్తీక మాసం చివరి రోజు కావడంతో తొలుత ఆలయంలో దేవాదాయ శాఖ అధికారులతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గత వరద బీభత్సానికి ఆలయం విశిష్ట వైభవాన్ని కోల్పోయి భక్తులకు తీవ్ర ఆవేదనను గురిచేసిందన్నారు. దీనిపై తమ ప్రభుత్వం దృష్టి సారించింది అన్నారు. భాగంగా దేవాదాయ శాఖ ద్వారా కోటి 50 లక్షలు, ఏడిఎఫ్ నిధుల ద్వారా మరో 50 లక్షలు రూపాయలు ప్రాథమికంగా నిధులు మంజూరు అయ్యాయి అన్నారు. 14వ తేదీన గాలిగోపురం నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. అనంతరం టెండర్ల ప్రక్రియ ద్వారా ఆలయ అభివృద్ధి పునర్నిర్మాణ పనులకు శ్రీకారం చుడుతామన్నారు. పూర్తిస్థాయి పనులు మరో 40 రోజుల్లో ప్రారంభం అవుతాయన్నారు. ఆలయ అభివృద్ధికి సుమారు 10 కోట్ల రూపాయల వ్యయం అవుతుందని తొలిగా రెండు కోట్ల రూపాయలతో పనులు యుద్ధ ప్రాతిపదికన ప్రారంభించనున్నట్లు ఆయన తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ద్వారా 12 కోట్ల రూపాయలను ఆలయ అభివృద్ధికి, పర్యాటక నిర్మాణానికి నిధులను రాష్ట్ర ప్రభుత్వం పొందేలా కేంద్ర పర్యటక మంత్రి కిషన్ కుమార్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లామని ఆయన తెలిపారు. గతం కంటే మరింతగా మెరుగైన మౌలిక వసతుల కల్పనతో ఆలయాన్ని పునర్ నిర్మిస్తామని, పర్యాటక అభివృద్ధి కేంద్రంగా సోమశిల ను తీర్చిదిద్దుతామని ప్రజా ప్రతినిధులు గ్రామస్తులు తోడ్పాటును అందించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు ఉప్పల సోమయ్య, విజయ్ కుమార్, మండల ఎంపీపీ పెయ్యల సంపూర్ణమ్మ, వైసిపి నాయకులు, రైతు సంఘం నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

# పండ్ల వేషధారణలో నలంద విద్యార్థిని విద్యార్థులు .



**కావలిమేజన్: న్యూస్** కావలి పట్టణంలో సోమవారం స్థానిక కోపరేటివ్ కాలనీలో నలంద కాన్సెప్ట్ స్కూల్ నందు పండ్ల దినోత్సవ సందర్భంగా విద్యార్థిని, విద్యార్థులు లు పండ్ల వేషధారణలో ప్రదర్శనను నిర్వహించారు అలరించారు. ఈ స్కూల్ ప్రిన్సిపాల్ షఫీ మరియు జోష్ణ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఫ హీమ్ హాజరయ్యారు ఆమె మాట్లాడుతూ, వివిధ రకాల పండ్ల వలన కలిగే ఆరోగ్య ఫలితాలు గురించి చక్కగా విద్యార్థులకు సిబ్బందికి వివరించారు. పండ్లలో మనిషికి కావలసిన పోషక విలువలు గురించి తెలిపారు. అనంతరం విద్యార్థులు ఎక్కువగా పిజ్జాలు, బర్గర్ జోలికి పోకుండా పండ్లని ఆహారంగా తీసుకున్నప్పుడే మనిషిలో ఉత్తేజము జ్ఞానము శక్తి ఉంటుందని పిల్లలకు వివరించారు.

### ప్రజల ముంగిటకే పాలన,

### సుపరిపాలన జగన్ కే సాధ్యం

**ఉదయగిరి మేజర్ న్యూస్.** ప్రజల ముంగిటికే పాలన అన్నివర్గాలకు సమాన ప్రాతినిథ్యం కల్పిస్తూ పేదల అభ్యున్నతే లక్ష్యంగా సీఎం జగన్మోహన్ రెడ్డి పాలన, సాగిస్తున్నారని పేద ప్రజల గుండెల్లో జగన్మోహన్ రెడ్డి చిరస్మరణీయమైన ముద్ర వేశారని వైసీపీనియోజక వర్గ సమన్వయ కర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి పేర్కొన్నారు సోమవారం పట్టణంలోని బిట్ 3 సచివాలయంలో నిర్వహించిన ఆంధ్రప్రదేశ్ కు జగనే ఎందుకు. కావాలంటే కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతిఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత సీఎం జగన్కే దక్కుతుందన్నారు. మారుమూల ప్రాంతాల్లో సైతం సచివాలయాలను ఏర్పాటు చేసి ప్రజల వద్దకే పాలన తీసుకొచ్చారన్నారు.ప్రజలకు సమక్షమ పథకాలతో పాటు రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు పరిశ్రమలో పోర్టులు విమానాశ్రయాలు తీసుకువచ్చిన ఘనత జగన్ కే దక్కుతుందన్నారు దేశంలో పేదరికాన్ని తగ్గించారని నిరుద్యోగ సమస్యను కూడా తగ్గించేందుకు రాష్ట్రంలో పెట్టుబడులు ఆకర్షిస్తున్నారన్నారు జగన్ ముఖ్యంగా విద్యా వైద్యం వ్యవసాయంపై ఎక్కువ దృష్టి సాధించారన్నారు నియోజకవర్గంలో విద్యకు మేకపాటి కుటుంబం అన్ని విధాలుగా సహకరించిందన్నారు అనంతరం ఆడుదాం ఆంధ్ర క్రీడా కిట్లను అందజేశారుఅనంతరం సంక్షేమ పథకాల బోర్డుతోపాటు పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పావులూరి సామ్రాజ్యం వైసీపీ కన్వీనర్ గానుగపెంట ఓబుల్ రెడ్డి ఎంపీటీసీ మట్ల శాంతి జడ్పి కోఆప్షన్ సభ్యులు తాజుద్దీన్ ఉపసర్పంచ్ ముత్తూజా హుస్సేన్ ,ఎంపిడిఓ ఈశ్వరమ్మ ఈవోపీఆర్డీ మల్లికార్జున, పంచాయతీ కార్యదర్శి ఈవో నరసయ్య నాయకులు మాజీ ఎంపీపీ చేజర్ల సుబ్బారెడ్డి ఉప్పుటూరి శ్రీనివాసులు గడియాల్చి యద్దాని ఎం ఏ రియాజ్ అక్కుల్ రెడ్డి బి శ్రీనివాసులు జి శ్రీనివాసులురెడ్డి తిరుపతి రెడ్డి మండలనాయకులు , సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 25 కళా సంఘాల క్యాలెండర్ ను ఆవిష్కరించిన కొండ్రెడ్డి రంగారెడ్డి



**నెల్లూరు రూరల్ మేజర్ న్యూస్.....** 25 కళా సంఘాల 2024వ సంవత్సరం నూతన క్యాలెండర్ నెల్లూరు విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డిసోమవారం ఆవిష్కరించారు. నెల్లూరులోని ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి కార్యాలయంలో 25 కళా సంఘాల నూతన సంవత్సర క్యాలెండర్ ను విజయ డైరీ చైర్మన్ కొండ్రేడ్డి రంగారెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా వైయస్సార్సీపి సాంస్కృతిక విభాగం అధ్యక్షులు నారాయణ బాబు, కన్వీనర్ భాస్కర్, డాన్స్ మాస్టర్ చిట్టిబాబు, నెల్లూరు జిల్లా డాన్స్ మాస్టర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ జాకీర్ తదితరులు విజయ డైరీ చైర్మన్ కొండ్రేడ్డి రంగారెడ్డికి పుష్పగుచం అందించి శాలువాతో సత్కరించారు. 25 కళా సంఘాలకు సంబంధించిన నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించిన విజయ డైరీ చైర్మన్ కొండ్రెడి రంగారెడ్డికి కళా సంఘాల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## 17న గూడూరులో కార్తీక వనభోజన మహెూత్సవ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి.

## గౌడ సంక్షేమ సంఘం చిట్టమూరు మండల అధ్యక్షులు అత్తిరాల చిరంజీవి.



**చిట్టమూరు మేజర్ న్యూస్**తిరుపతి జిల్లా గౌడ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఈనెల 17న ఆదివారం గూడూరులో నిర్వహించనున్న కార్తీక వనభోజన మహెూత్సవ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆ సంఘం చిట్టమూరు మండల అధ్యక్షులు అత్తిరాల చిరంజీవి కోరారు. 17వ తేదీ ఆదివారం గూడూరులోని శ్రీ తాళమ్మ దేవాలయ ఆవరణలో గౌడు సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో వనభోజన మహెూత్సవ కార్యక్రమానికి పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపిన ఆయన ఈ కార్యక్రమానికి వందలాదిగా గౌడ సామాజిక వర్గ నాయకులు, సభ్యులు, స్థానికులు,ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి,పాల్గొని జయప్రదం చేయాలన్నారు.

## మూడువేల కిలోమీటర్లు పూర్తి అయినయువగళంపాదయాత్ర



వింజమూరు మేజర్ న్యూస్ ప్రజాసమస్యలను తెలుసుకొం టూ తెలుగు దేశం పార్టీ కార్యకర్తలలో ఉత్సాహం నింపుతూ రాష్ట్రమంతా పర్యటిస్తున్న ఆంధ్రుల ఆశాజ్యోతి నారా లోకేష్ నేడు 3000 కిలోమీటర్లు పూర్తి చేసుకోనున్న సందర్భంగా ఉదయగిరి నియోజకవర్గం తెలుగు దేశం నాయకులు కాకర్ల ట్రస్ట్ వ్యవస్థాపకులు కాకర్ల సురేష్ ఆదివారం కాకినాడ జిల్లా తుని నందు లోకేష్ తో యువగళం పాదయాత్రలో పాల్గొని వారికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియచేశారుఈ సందర్భంగా కాకర్ల ట్రస్ట్ ద్వారా ఉదయగిరి నియోజకవర్గం ప్రాంత ప్రజలకు కాకర్ల ట్రస్ట్ ద్వారా సేవలందిస్తూ వారికి ఆపత్కాలంలో అండగా నిలబడటం అభినందనీయమని నారా లోకేష్అభినందించినట్లు సురేష్ తెలిపారు.

# కేజీ బేసిన్ లో గ్యాస్ పై ప్రశ్నించిన ఎంపీ వేమిరెడ్డి



నెల్లూరు కలెక్టరేట్ (మేజర్ న్యూస్ )రాజ్యసభ సభ్యులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి పార్లమెంటులోని రాజ్యసభలో పలు అంశాలపై ప్రశ్నలు లేవనెత్తారు. కేజీ బేసిన్ లో దశాబ్దాల నాటి గ్యాస్ పైప్ లైన్ అంశంపై పలు ప్రశ్నలు వేశారు. కే.జీ పరీవాహక ప్రాంతంలో గ్యాస్ పైప్ లైన్లు ఉన్నమాట వాస్తవమేనా?, వాటిలో కొన్ని నాలుగు దశాబ్దాల నాటివి అన్న మాట కూడా నిజమేనా,?. కే.జీ బేసిన్ లో ప్రతి 25 సంవత్సరాలకు ఒకసారి పైప్ లైన్లను తప్పనిసరిగా మార్చాల్సి ఉంటుందనేది కూడా వాస్తవమేనా, అలా అయితే ఇప్పటివరకు ఎన్ని పైప్ లైన్లు మార్చబడ్డాయి, ఆ ప్రాంతంలో నివశిస్తున్న ప్రజల భద్రత దృష్ట్యా పాత పైపులు మార్చడానికి తీసుకున్న చర్యలు ఏంటి వంటి అంశాలపై ప్రశ్నలు వేశారు. ఈ ప్రశ్నలకు కేంద్ర సహజ వాయువు, పెట్రోలియం శాఖ సహాయ మంత్రి రామేశ్వర్ తేలి లిఖిత పూర్వకంగా సమాధానం ఇచ్చారు.

# స్పందనకు 125 ఫిర్యాదులు స్వీకరణ

### జిల్లా ఎస్పీ డా.కె. తిరుమలేశ్వర రెడ్డి.

నెల్లూరు క్రైమ్ మేజర్ న్యూస్: నెల్లూరు నగరంలోని ఉమేష్ చంద్ర కాన్ఫరెన్స్ హాల్ నందు ప్రజా సమస్యల పరిష్కార వేదిక "స్పందన" కార్యక్రమం ను జిల్లా ఎస్పీ నిర్వహించారు. 125 ఫిర్యాదులు స్వీకరణ జరిగిందని తెలిపారు. సుదూర ప్రాంతాల ఫిర్యాదుదారులు ఇబ్బంది పడకుండా అందరికీ భోజనాలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డాక్టర్ కె. తిరుమలేశ్వర రెడ్డి మాట్లాడుతూ న్యాయస్థానాల ఉత్తర్వులతో ముడిపడిన అతిసున్నిత (ప్రభుత్వ, ప్రవేట్ భూ, ఆస్తి, ఉమ్మడి స్థలాల) అంశాలలోన్యాయనిపుణులు, ఉన్నతాధికారుల పర్యవేక్షణలో ఎలాంటి అలసత్వం లేకుండా, శాంతి భద్రతలకు విఘాతం లేకుండా చట్టపరమైన చర్యలు తీసుకోండి అని తెలిపారు. బ్యాంక్ లలో సబ్సిడీ లోన్ లు ఇప్పిస్తానని, ప్రభుత్వ, ప్రవేట్ రంగాలలో ఉద్యోగాల పేరుతో ఉపాధి కల్పిస్తానని నమ్మించి, యువతను పెడదోవ పట్టించి లక్షలలో వసూలు చేసే వారి పట్ల ప్రజలు, యువత అప్రమత్తంగా ఉండాలి. నమ్మి మోసపోవద్దు అని అన్నారు. మిస్సింగ్ ఫిర్యాదులను స్వీకరించిన వెంటనే సాంకేతికత ఆధారంగా ఆచూకీ కనుగొని, వారి తల్లిదండ్రులకు అప్పగించాలన్నారు. అధిక కట్నం కోసం, చెడు వ్యసనాలకు బానిసై భార్యాబిడ్డలను నిర్లక్ష్యం చేయుట, అత్తింటి వారి వేధింపులకు గురవుతున్న మహిళా సమస్యలపై తక్షణం స్పందించి, న్యాయం జరిగేలా అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. నమోదు కాబడిన దొంగతనం కేసులలో బృందాలను ఏర్పాటు చేసి చోరీ సొత్తును రికవరీ చేసి బాధితులకు అందజేయాలన్నారు. స్పందన ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించి, సంబంధిత



అధికారులతో మాట్లాడి, త్వరితగతిన పరిష్కరించి బాధితులకు న్యాయం చేసేలా ఆదేశాలు జారీ చేశారు. స్పందనలో బ్యాంక్ నందు లోన్స్, ఉద్యోగాలు, భర్త/అత్తారింటి వేధింపులు, సైబర్, దొంగతనం, భూ, ఆస్తి వివాదాలు, నకిలీ పత్రాలు, అధిక వడ్డీలు, అనధికార చీటీలు, ఉద్యోగాలు, కుటుంబ కలహాలు, వృద్ధ తల్లిదండ్రులు వేధింపులు, నమోదైన కేసులలో పురోగతి, ఇతర వివాదాలు, సమస్యల ఫిర్యాదులు స్వీకరణ జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ (అడ్మిన్),(క్రైమ్స్), ఎస్సీ/ఎస్టీ సెల్-2 డీఎస్పీ, ఎస్ బి సిఐ 1,2, వెల్ఫేర్ ఆర్ ఐ , కంప్లైంట్ సెల్ సిబ్బంది పాల్గొన్నారు.

## భక్తులకు అన్నదానం ఏర్పాటుచేసిన మున్సిపల్ చైర్ పర్సన్ కటకం దీపిక దంపతులు.

నాయుడుపేట (మేజర్ న్యూస్):ప్రజా ప్రయోజిత కార్యక్రమాలు చేయడంలో ముందుండే నాయుడుపేట మున్సిపల్ చైర్ పర్సన్ కటకం దీపిక సోమవారం నాడు కార్తీక పౌర్ణమి చివరి రోజుల సందర్భంగా తిరుపతి జిల్లా నాయుడుపేట లోని స్వర్ణముఖి నది తీరాన ఉన్న శ్రీ నీలకంఠేశ్వర స్వామి దేవస్థానం ఆవరణంలో నాయుడుపేట మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి కటకం దీపిక దంపతులు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. దేవస్థానానికి వచ్చే భక్తులు, నదిలో స్నానానికి విచ్చేసే అయ్యప్ప స్వాములు, వీక్షకులు ఈ అన్నదనాన్ని సద్వినియోగపరచుకొన్నారు. ఈ సందర్భంగా అన్నదానాన్ని స్వీకరించిన వారుతమ కడుపు నింపిన మున్సిపల్ చైర్ పర్సన్ కటకం దీపిక దంపతులను మనసారా దీవించారు.



# ఆడుదాం ఆంధ్ర కిట్లు పంపిణీ ఎంపీపీ గడ్డం అరుణ రెడ్డి



తిరుపతి జిల్లా ఓజిలి సూర్య మేజర్ న్యూస్ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీల కోసం క్రీడాకారులకు ప్రభుత్వం సరఫరా చేస్తున్న కిట్లను మండల ఎంపీపీ గడ్డం అరుణారెడ్డి , మండల అధ్యక్షులు పాదర్తి హరినాథ్ రెడ్డి, వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు దేశి రెడ్డి మధుసూదన్ రెడ్డి,ఎంపీడీవో రజనీకాంత్, జరుగుమల్లి బాబు రెడ్డి, చేతుల మీదగా కిట్లను సోమవారం ఎంపీడీవో కార్యాలయంలో వారి చేతులమీదుగా కిట్లను అందజేశారు. అనంతరం పలువురు మాట్లాడుతూ క్రీడాకారులను ప్రోత్సహించడం, వారి శక్తి సామర్థ్యాలు గుర్తించి వారు క్రీడల్లో మరింతగా రాణించేలా తీర్చిదిద్దాలని అన్నారు. యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించేందుకు ఈ క్రీడలు దోహదపడతాయని తెలిపారు. ఈకార్యక్రమంలో వైసిపి నాయకులు ముమ్మిడి సుబ్బారావు యాదవ్, పంచాయతీ కార్యదర్శులు షేక్ సిరాజ్, రమేష్, రేణుకా, ప్రజా ప్రతినిధులు,సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు. క్రీడాకారులను ప్రోత్సహించడం, వారి శక్తి సామర్థ్యాలు గుర్తించి వారు క్రీడల్లో మరింతగా రాణించేలా తీర్చిదిద్దాలని అన్నారు.

### ఎడ్యుకేషన్ టుడే సర్వేలో అదాని వరల్డ్ స్కూల్ కు అవార్డు.



ముత్తుకూరు డిసెంబర్ 11 మేజర్ న్యూస్ ఎడ్యుకేషన్టుడే.కో నిర్వహించిన సర్వేలో 2023 సంవత్సరానికి గాను నెల్లూరుజిల్లా ముత్తుకూరు మండలం లోని కృష్ణపట్నం పోర్ట్ లో గల అదానీ వరల్డ్ స్కూల్ నెల్లూరు జిల్లాలో నెం.1 సిబిఎస్ఇ స్కూల్ గా నిలిచింది అని పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ సిరియాల సోమవారం తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. విద్యాపరమైన అభివృద్ధి, ప్రణాళిక పరమైన భోదన, క్రీడల విద్య, మౌలిక సదుపాయాలు, సమాజ సేవ, సమగ్ర అభివృద్ధి, సంపూర్ణ విద్య, విద్యార్థుల మానసిక శ్రేయస్సు, విద్యార్థుల పట్ల వ్యక్తిగత శ్రద్ధ మరియు అభ్యాసం మొదలగు విషయం ల ఆధారంగా దేశం లోని మొత్తం 1850 పాఠశాలల నుంచి అత్యుత్తమ 400o సి.బి.యస్.ఇ స్కూల్స్ ఎంపిక చేయబడ్డాయి అని , అందులో భాగంగా కృష్ణపట్నం లో గల అదానీ వరల్డ్ స్కూల్ నెల్లూరు జిల్లాలో మొదటిస్థానం లో రావడం గర్వం గా భావిస్తున్నాము అని తెలిపారు. ది తాజ్ బెంగళూరు ఎయిర్ పోర్ట్ లో నిర్వహించిన ఇండియా స్కూల్ మెరిట్ అవార్డ్ 2023 సోమవారం ప్రదానోత్సవంలో ప్రిన్సిపాల్ సత్యనారాయణ పాల్గొని జ్ఞాపికను అందుకున్నారు. ఈ అవార్డు కు ఎంపిక కావడం పట్ల పోర్ట్ సీఈఓ జి జె రావు, ఉపాధ్యాయులు, సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.o

### నిత్యవసరాలు పంపిణీ చేసిన జడ్పిటిసి సభ్యులు కట్టా జ్యోతి రెడ్డి.



నాయుడుపేట (మేజర్ న్యూస్):నాయుడుపేట మండలం మేనకూరు ఎస్సీ,ఎస్టీ కాలనీల్లో సోమవారం వరద బాధితులకు నాయుడుపేట జడ్పిటిసి సభ్యులు కట్టా.జ్యోతి రెడ్డి స్థానిక వైసిపి నాయకులతో కలిసి రాష్ట్ర ప్రభుత్వం అందించిన వరద సహాయాన్ని బాధితులకు అందజేశారు. వరద బాధితులకు నిత్యవసర సరుకులు 25 కిలోల బియ్యం,కిలో కంది పప్పు,కిలో నూనె పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వరద బాధితులను ప్రభుత్వం ఆదుకుంటుందని తెలియజేశారు. పేదల సంక్షేమం,అభివృద్ధి కోసం సిఎం జగన్మోహన్ రెడ్డి కృషి చేస్తున్నారని అన్నారు. మేనకూరు పంచాయతీలోని 535 కుటుంబాలకు వరద సాయం అందించనున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సిహెచ్ సురేష్, కార్యదర్శి ఎం గోపాల్, వీఆర్వో శ్రీనివాసులు, కె ఎస్ ఆర్ కన్స్ట్రక్షన్స్ మేనేజర్ షేక్ రఫీ, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పసల పరంధామయ్య, పలువురు వైసిపి నాయకులు,అధికారులు పాల్గొన్నారు.

### గిరిజనులకు నిత్యవసరాలు పంపిణీ చేసిన ఎంపిపి ధనలక్ష్మి



తిరుపతి జిల్లా నాయుడుపేట సూర్య మేజర్ న్యూస్ నాయుడుపేట మండలం పూడేరు పంచాయతీ పరిధిలోని స్నేహపురి గిరిజన కాలనీలో వరద బాధితులకు సోమవారం నాయుడుపేట ఎంపిపి కురుగొండ ధనలక్ష్మి స్థానిక వైసిపి నాయకులతో కలిసి ప్రభుత్వం అందించిన వరద సహాయాన్ని అందజేశారు. వరద బాధితులైన గిరిజనులకు నిత్యవసర సరుకులు 25 కిలోల బియ్యం,కిలో కంది పప్పు,కిలో నూనె పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపిపి కురుగొండ ధనలక్ష్మి మాట్లాడుతూ వరద బాధితులను ప్రభుత్వం ఆదుకుంటుందని తెలియజేశారు. పేదల సంక్షేమం,అభివృద్ధి కోసం సిఎం జగన్మోహన్ రెడ్డి కృషి చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కిరణ్, వైసిపి నాయకులు వెంకటేశ్వర్లు,పలువురు అధికారులు పాల్గొన్నారు.